# నవతరం
సామాజిక, రాజకీయ తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 193 | పేజీలు - 4 వెల : 5/- | శనివారం, జూలై 11, 2026

ఎడిషన్ ఇన్ ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి



**PUBLIC NOTICE**

My Original SSC Passed Certificate has been lost. The particulars are as follows:Name: B. Sai KrishnaFather's Name: Late Basuru Varada RajuluIf anybody finds the above certificate, kindly return it to the undersigned or contact me at the number given below. I also request the concerned authorities to treat this publication as intimation of loss and kindly issue a Duplicate SSC Passed Certificate.Contact: +91 9603892158Sd/-B. Sai Krishna


## హరీశ్ కాంగ్రెస్‌లోకి
# వస్తానంటే చర్చిస్తాం



**హైదరాబాద్, జులై 10:** మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై..కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చి చెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు.

## భద్రాద్రి రామయ్య మీద ఒట్టు - వచ్చే ఎన్నికల్లో 117 సీట్లతో
# మళ్లీ మాదే అధికారం

- రైతు ఆశీర్వాద సభలో రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- బహిరంగ సభలో కీలక వ్యాఖ్యలు
- అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు పెరుగుతాయని వెల్లడి



**హైదరాబాద్ :**వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2029 మే, జూన్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ఆమోదించుకునేందుకు బీజేపీ యత్నిస్తోందన్న రేవంత్? రెడ్డి, అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, పార్లమెంట్ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయని వెల్లడించారు. భద్రాచలం రాముడి మీద ఒట్టు, వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కేసీఆర్, అతని బంధువులు, దొంగ సర్వేలను ఓడిస్తామని సవాల్ చేశారు. ప్రతిపక్షాలను ఓడించేందుకు రోజూ 18 గంటలు పని చేస్తామని, కేసీఆర్ కుటుంబాన్ని మళ్లీ ఓడించే వరకు విశ్రమించనని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, రైతు భరోసా నిధులను విడుదల చేసిన అనంతరం మాట్లాడారు.సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే తన గుండె పులకిస్తోందన్న సీఎం, రాజకీయంగా తనకు పాలమూరు ప్రాణమని, తన రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పని చేసిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో ఎన్నికలకు వస్తున్నారని, వారిని ఎలా ఎదుర్కోగలరని కొందరు తనను ప్రశ్నించారని గుర్తు చేశారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని ఆనాడే చెప్పానని, ఎన్నికల్లో తమ పార్టీకి 64 సీట్లు వచ్చాయని స్పష్టం చేశారు. : బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు వస్తాయని చేవెళ్ల సభలో చెప్పానని, చేవెళ్ల సభలో చెప్పినట్లే బీఆర్ఎస్‌కు గుండు సున్నా సీట్లు వచ్చాయని తెలిపారు. అన్ని ఎన్నికల్లోనూ తాను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారన్న ఆయన, అన్ని ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశామని అన్నారు. కౌరవ వంశాన్ని (కల్వకుంట్ల కుటుంబం) తెలంగాణ గడ్డ మీద నుంచి తొలగిస్తామని, కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా అణగదొక్కేవరకు విశ్రాంతి తీసుకోనని స్పష్టం చేశారు.వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీ లిమిటేషన్ బిల్లు ఆమోదిం ు బీజేపీ ప్రయత్నిస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవు. 2029 మే, జూన్‌లో జరుగుతాయి.

## మట్టి మాఫియాకు
# అధికారుల అండా..?
### జిన్నెలగూడెం వాగును దోచేస్తున్న దందా బట్టబయలు..

- రూ.2 కోట్ల పైచిలుక వంతెన పనుల్లో వాగు మట్టి అక్రమ తరలింపు ఆరోపణలు
- వందల ట్రాక్టర్ల మట్టిని బడా భూస్వామి పొలాలకు తరలించారంటూ గ్రామస్తుల ఆవేదన
- 16 ఏళ్ల మైనర్‌తో భారీ జేసీబీ నడిపించిన ఘటన నవతరం కెమెరాకు చిక్కింది
- కాలువలు, వాగులు, రొయ్యల చెరువుల పేరుతో సాగుతున్న భూ ఆక్రమణలపై అనుమానాలు
- అనుమతులు ఇవ్వలేదంటున్న ఇరిగేషన్.. విచారణకు ఆదేశిస్తామంటున్న రెవెన్యూ










**నవతరం ప్రతినిధి -- ఖమ్మం, భద్రాద్రి జిల్లా**
ప్రజల ఆస్తిగా ఉన్న వాగు మట్టి కొందరి ప్రైవేట్ ఆస్తిగా మారుతోందా..? ప్రభుత్వ నిర్మాణ పనుల పేరుతో కోట్లాది రూపాయల విలువైన సహజ వనరులు అక్రమంగా తరలిపోతున్నా అధికార యంత్రాంగం ఎందుకు నోరు మెదపడం లేదు..? భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, అశ్వారావుపేట రెవెన్యూ పరిధిలోని కేశప్పగూడెం--అల్లాడిగుంపు రహదారిపై జిన్నెలగూడెం వాగుపై నిర్మిస్తున్న రూ.2 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వంతెన పనులు ఇప్పుడు తీవ్ర వివాదానికి కేంద్రంగా మారాయి.స్థానిక గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, వంతెన నిర్మాణంలో వాగులో తవ్విన మట్టిని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భారీ జేసీబీలతో తవ్వి సుమారు 300 నుంచి 400 ట్రాక్టర్ల మేర ఒక బడా భూస్వామి పొలాలకు తరలించినట్లు చెబుతున్నారు. ఇదే ప్రక్రియ రెండు, మూడు దఫాలుగా జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.

**చిన్న రైతులకు 'లేదు'...**
**బడా భూస్వామికి వందల ట్రాక్టర్ల మట్టి..**

తమ పొలాలు చదును చేసుకోవడానికి కొద్దిపాటి మట్టి అడిగినా లేదని చెప్పిన కాంట్రాక్టర్, అదే మట్టిని వందల ట్రాక్టర్లతో ఒకే వ్యక్తి భూములకు తరలించడం వెనుక ఉన్న అసలు కారణాలపై గ్రామస్తులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ప్రభుత్వ పనుల్లో తవ్విన మట్టిని ఎవరి అనుమతితో, ఏ నిబంధనల ప్రకారం ప్రైవేట్ భూములకు తరలించారో వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఇరిగేషన్ డి ఈ, ఎమ్మార్వో వివరణ**

ఈ వ్యవహారంపై ఇరిగేషన్ శాఖ డీఈను సంప్రదించగా, వాగులోని మట్టిని తరలించేందుకు తమ శాఖ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అక్రమ మట్టి తరలింపు జరిగితే మైనింగ్ లేదా రెవెన్యూ శాఖలు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేస్తూ సమాచారం ఇచ్చారు.మరోవైపు ఎమ్మార్వోకు సమాచారం అందించగా, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆర్ఐ లేదా జిపిఓలను పంపించి విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

**మైనర్‌తో జేసీబీ...**
**నవతరం కెమెరాకు సంచలన దృశ్యాలు**

ఈ నిర్మాణ పనుల్లో మరో సంచలన అంశం వెలుగుచూసింది. భారీ జేసీబీని సుమారు 16 సంవత్సరాల వయస్సు ఉన్న మైనర్ బాలుడితో నడిపిస్తున్న దృశ్యాలు నవతరం కెమెరాకు చిక్కాయి. కాంట్రాక్టర్ తరఫున వచ్చిన ఓ కార్మికుడు అతనికి 18 సంవత్సరాలు ఉన్నాయని చెప్పినా, జేసీబీ నడుపుతున్న బాలుడిని నేరుగా ప్రశ్నించగా "16 సంవత్సరాలు" అని హిందీలో సమాధానం ఇవ్వడం గమనార్హం. ప్రాణాపాయానికి దారితీసే భారీ యంత్రాలను మైనర్లతో నడిపించడం ఎంతవరకు చట్టబద్ధమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కార్మిక శాఖ బాల కార్మికులను త్వరలో పెట్టడమే నేరమని ఓవైపు చెబుతున్నప్పటికీ మరోవైపు ఈ బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్ ప్రమాదకరమైన భారీ యంత్రాల పనిలో బాల కార్మికులతో పనిచేయించడం గమనార్హం. ఇలాంటి భారీ యంత్రాల మట్టి పనిలో బాలురు మట్టి పాలు కాకుండా చూడాలని ఆ గ్రామ ప్రజలు అధికారులను చేతులు జోడించి అడుగుతున్నారు.
అంతేకాకుండా, ఈ నిర్మాణ ప్రాంతం సర్వే నంబర్లు 283, 279 మధ్య కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

ఇదే ప్రాంతంలో కొందరు రొయ్యల చెరువుల యజమానులు మీటర్ల కొద్దీ లోతుగా తవ్వకాలు జరిపి, కాలువలకు కట్టలు వేసి, చెరువుల మట్టిని పూర్తిగా తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక రొయ్యల చెరువుకు సంబంధించి తమ ఫెన్సింగ్ హద్దు బయట బోరు వేసి, మోటారును లోపల అమర్చి చెరువుకు నీటిని తరలిస్తున్న దృశ్యాలు కూడా నవతరం కెమెరాకు చిక్కాయి.

గతంలో ఇరిగేషన్ శాఖ అధికారులు రెండు నుంచి మూడు నోటీసులు జారీ చేసినప్పటికీ, సంబంధిత భూస్వాములు ఇప్పటివరకు అవసరమైన అనుమతి పత్రాలు సమర్పించలేదని సమాచారం. అయినప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు లేకపోవడం అధికారుల పాత్రపై అనుమానాలకు తావిస్తోంది.గ్రామానికి ఆనుకుని ఇంత పెద్ద స్థాయిలో అక్రమాలు జరుగుతున్నా అధికారులు చూడలేదా? లేక చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్రంగా వినిపిస్తున్నాయి. అక్రమ మట్టి తరలింపు, వాగు సహజ స్వరూపం మార్పు, కాలువల ఆక్రమణ, రొయ్యల చెరువుల విస్తరణ, మైనర్‌తో భారీ యంత్రాల నిర్వహణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్, మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్, కార్మిక శాఖలు సంయుక్త విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులారా.. ఇప్పటికైనా పట్టించుకుంటారా.. చూసి చూడనట్లు వదిలేస్తారా..? ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటున్నారు కదా.. ప్రజలకు సేవ చేస్తారో లేదు వేసి చూడాలి మరి.

## టీఆర్ఎస్‌ను గెలిపిస్తే రైతును
# రాజును చేసి చూపిస్తా



**అశ్వారావుపేట, జులై 10:** ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేనను గెలిపిస్తే.. రైతును రాజును చేసి చూపిస్తా అని ప్రజలకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ వేయిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళల కోసం ఒక ప్రత్యేకమైన వినూత్న ఆలోచనను చేశానని చెప్పారు. దీనిని త్వరలోనే ప్రకటిస్తానని పేర్కొన్నారు. అన్న రాజ్యం కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలిపారు. కొత్త పార్టీలో మార్పులు ఉంటాయని. 'పాంచజన్యం' పేరుతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఎంత పెద్ద సమస్యకైనా మొదటి అడుగుతోనే పరిష్కారం.. తన ప్రయాణానికి మీ సహకారం కావాలని ప్రజలను కోరారు.శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కొత్త గంగారం గ్రామం ఆదివాసి నాయకపోడు గ్రామాల్లో సమస్యలు వారి జీవన విధానాన్ని తెలంగాణ రక్షణ పార్టీ అధ్యక్షురాలు (ం=ా) కల్వకుంట్ల కవిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. రాజకీయాల కోసం రాలేదని.. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే మీ ముందుకు వచ్చానని అన్నారు. వెనకబడిన ఆదివాసీ గిరిజనుల కోసమే 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని స్థాపించానని వివరించారు. సమాజంలో ఉన్న వెనకబడిన వ్యవస్థను మార్చడానికే ఆడబిడ్డగా ధైర్యంగా తాను ముందుకు వచ్చానని పేర్కొన్నారు.

## ఒకే వ్యక్తికి 2 చోట్ల ఓట్లు ఉంటే
# ఏడాది జైలు శిక్ష




**హైదరాబాద్ :**ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఎస్ఐఆర్ చేపడుతున్నామని సీఈవో సుదర్శన్‌రెడ్డి పేర్కొ న్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలు అందిస్తున్నామని వెల్లడించారు. ఈసీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ లోనూ సేవలు : ప్రతి వ్యక్తికి రెండు ఎన్యూమరేషన్ పత్రాలు ఇస్తామని సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు. రెండు ఎన్యూమరేషన్ పత్రాలు నింపి, ఒకటి బీఎల్‌వోకు ఇవ్వాలన్నారు. రెండో ఎన్యూమరేషన్ పత్రాన్ని ప్రజల దగ్గరే ఉంచుకోవాలని చెప్పారు. ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపి ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉంటుందని వెల్లడించారు. ఒకవేళ ఎన్యూమరేషన్ పత్రం ఇవ్వలేకపోతే ఫామ్-6 ఇవ్వాలని సూచించారు. డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోతే ఫామ్-6 ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈసీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లోనూ ఎన్యూమరేషన్ పత్రాలు నింపవచ్చని చెప్పుకొచ్చారు."ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రంలో జూన్ 10వ తేదీ నాటికి 3 కోట్ల 38లక్షలకు పైగా ఓటర్లున్నారు. అందులో మృతి చెందిన, వలస వెళ్లిన వాళ్ల ఓట్లను తొలగించడానికే పూర్తి వివరాలు సేకరిస్తున్నాం. ఒక ఓటరుకు ఒకే ఓటు ఉండాలి. రెండుచోట్ల ఉంటే చట్టప్రకారం శిక్షార్హులవుతారు. ఈ నేరానికి ఏడాది జైలు శిక్ష ఉంటుంది. హైదరాబాద్, మేడ్చల్‌లో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కాస్త ఆలస్యమవుతోంది"

# స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహింపు



**కూకట్‌పల్లి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు 74వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలో ఘనంగా వేడుకలు నిర్వ హించబడ్డాయి. ఈ సందర్భంగా కుమారుడు, రాష్ట్ర బీజేపీ సీని యర్ నాయకులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు వివేకానంద నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వీ.ఎన్.ఆర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని, తన తండ్రి స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వీఎన్ఆర్ మరియు వి.ఆర్.ఆర్ అభిమానులకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ,"స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు ప్రజాసేవనే పరమావధిగా భావించి నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి అంకితభావం తో పనిచేసిన ఆయన ఆశయాలను ముం దుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత. యువత సమాజ సేవను లక్ష్యంగా చేసుకుని ఆయన చూపిన మార్గంలో నడవాలి. వారి సేవలు, విలువలు మరియు ఆదర్శాలు చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచిపో తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు, కాలనీ ప్రముఖులు, అభిమానులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు కి ఘన నివాళులు అర్పించారు.

# మాజీ కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం

**కూకట్ పల్లి, నవతరం :** శుక్రవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధా నంగా ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని..ఎప్పటికప్పుడు బి.ఎల్.ఎ, బి.ఎల్.ఓ లకు అందుబాటులో ఉండి ఏదైనా సమస్య ఉంటే వాటిని సరి చేయాలని.. అలాగే ఓటర్ల ఎవరైనా అందుబాటులో లేనప్పుడు వారి సమాచారం సేకరించి తిరిగి మళ్లీ బి.ఎల్.ఎ..బి.ఎల్.ఓ లకు వారి సమాచారం అందించి వారి ఓటును పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని సూచించారు. ప్రధానంగా బీఎల్వో లు ఎవరైనా అందుబాటు లో లేకపోతే తిరిగి మళ్ళీ వారిని చేరుకునే ప్రయత్నం చేయడం లేదు అని...ఓటు ప్రతి ఒక్కరి పౌరుహక్కని.. ఓటును కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఆఫీసర్లు ఇంటికి వచ్చినప్పుడు ఏమైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే తెలుసుకుని వారు ఇచ్చిన దరఖాస్తు నింపి ఇవ్వాలని ఇవన్నీ కూడా దగ్గరుండి చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించడం జరిగింది. ఏమైనా ఇబ్బంది ఉన్నయెడల ఎన్నికల సంఘం కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కూకట్ పల్లి నియోజకవర్గం మెంబెర్ షిప్ ఇన్ ఛార్జ్ గజ్జల నగేష్, మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, సబియా గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు,మహేశ్వరి శ్రీహరి పాల్గొన్నారు.



# వివేకానంద నగర్ లో ఫుట్ పాత్ అక్రమణాల తొలగింపు ..అయిన కాడికి దండుకుంటున్న అధికారులు

**- లబో ది బో మంటున్న వ్యాపారస్తులు.**





**కూకట్పల్లి:- నవతరం**

ఫుట్ పాత్ అక్రమణాల తొలగింపులో సందట్లో సడేమీయగా మారిందని పలువురు వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే షేర్లింగంపల్లి నియోజకవర్గ వివేకానంద నగర్ డివిజన్ ప్రాంతంలోని వివేకానంద నగర్ రహదారిపై ఉన్న ఫుట్ పాత్ అక్రమణ తొలగింపు సిబ్బందికి బంగారు బాతు గుడ్డుల మారిందని పలువురు వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. వివేకానంద నగర్ విగ్రహం నుండి తొలగించిన అధికారులు సిబ్బంది కొన్ని తొలగించిన తర్వాత అధికారులు కొన్ని టిఫిన్ హోటల్స్ యాజమాన్యం దగ్గర అక్రమంగా డబ్బులు వసూలు చేసుకుని పలుకుబడి ఉన్న వ్యాపారస్తుల దగ్గరికి వెళ్లకపోవడం...ముందు ఎలాంటి చర్యలు చేపట్టకపోగా ముందుకు వెళ్లిపోయారని పల వురు వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. అలాగే జ్యూస్ పాయింట్ దగ్గర సిఎంసి సిబ్బంది,పోలీసులు జ్యూసులు వాళ్ళ అవసరాలు తీర్చుకొని...డబ్బులు ఇవ్వకుండా వెళ్లిపోయారని, మరికొందరు దగ్గర వాటర్ బాటిల్స్ సైతం తీసుకొని వెళ్ళిపోయారని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. సైన్ బోర్డ్స్ కు టాక్స్ వసూలు చేస్తున్న అధికారులు అనుమతులు ఉన్నా కూడా కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు. చేసేదేమీ లేక వ్యాపారస్తులు అందరూ వెళ్లి కమిషనర్ను కలిసి అడగాలని సూచించినట్లు సమాచారం. ఇదే విషయంపై /టిఆర్ఎస్ కు చెందిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావును కొంతమంది వ్యాపారస్తులు సంప్రదించగా అతను టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫోన్ చేసి వ్యాపారస్తులకు కొంత సమయం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అయితే సమాచారం అందుకున్న సిఎంసి సిబ్బంది అధికారులు పోలీసులు గాంధీ హైట్స్ ముందు జెసిబి ని,ఎన్ఫోర్స్మెంట్ వ్యాన్ సైతం వదిలి వెళ్ళినట్లు తెలుస్తుంది. సిఎంసి సిబ్బంది కొంతమంది చేసే పనులకు ప్రభుత్వం కు చెడ్డ పేరు వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ వ్యాపారం యాజమాన్యం దగ్గర అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆల్విన్ కాలనీ సర్కిల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు ఆరోపిస్తున్నారు. ఎలాంటి పార్కింగ్ సదుపాయం లేని హోటల్ పై చర్యలు తీసుకోకుండా, కొంత మంది యాజమాన్యం ఇచ్చే డబ్బులకు కక్కృతి పడుతూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. హోటల్స్ ముందు డ్రైనేజీ సైతం పొంగి పొర్లుతున్న, కంపు వాసన వస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు సైతం అక్కడ కారు ఆపుకొని ఉచితంగా వచ్చిన టిఫిన్ చేసుకొని వెళ్లిపోవడం కోసం మెరుపు. ఇప్పటికైనా సిఎంసి సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు...

# తక్కువ వడ్డీ ఆశ చూపి 10 కోట్ల టోకరా... ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ నిర్వాకం

**కూకట్ పల్లి :నవతరం**

కూకట్ పల్లి కె.పి.హెచ్.బి లో రూ.10 కోట్ల బంగారం రుణాల మోసం

ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ ప్రియాంక రెడ్డిపై భారీ మోసం ఆరోపణలు

తక్కువ వడ్డీ పేరుతో సుమారు 40 మంది కస్టమర్ల బంగారం మరో ఫైనాన్స్ సంస్థకు బదిలీ చేసినట్లు ఆరోపణ

కస్టమర్ల నుంచి వడ్డీ డబ్బులు వ్యక్తిగత ఖాతాలో జమ చేయించుకున్నట్లు ఫిర్యాదు

బంగారం ఇవ్వకపోవడంతో వెలుగులోకి వచ్చిన మోసం

కే . పి.హెచ్.బి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేసిన బాధితులు...




# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

**- ఆర్టీసీ, రవాణా అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ వినతి**



**హైదరాబాద్, జూలై 10 (నవతరం):** జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ శుక్రవారం జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ, రవాణా అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు, డిపో మేనేజర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. హుస్నాబాద్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి సునీతాదేవీ లకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం వారు ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బస్ భవన్ లో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ఛైర్మెన్ వై.నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారని, తెలంగాణ లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన ప్రభుత్వం పరిమిత సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ పేరుకే 1/3 కానీ జర్నలిస్టుల నుంచి 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు ప్రయాణ చార్జీలు భారమవుతుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా(తెలంగాణ ఎర్త్ వైడ్) ఉచిత ప్రయాణం, ఇతర రాష్ట్రాలకు 1/3 రాయితీ సదుపాయం కల్పించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.

# చిన్నారుల చిరునవ్వుల్లో సేవాస్ఫూర్తి

- అంగన్వాడీ కేంద్రంలో యూనిఫాంల పంపిణీ
- విద్య, ఆరోగ్యం, సంక్షేమమే పిల్లల భవిష్యత్తుకు పునాది : కౌన్సిలర్ మిండా



**హరిబాబు**

**నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లా:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హ చిన్నారికి అందేలా కృషి చేయాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, విద్య విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. యూనిఫాం ధరించడం వల్ల పిల్లల్లో క్రమశిక్షణ, సమానత్వ భావన, విద్యపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. వార్డులో చిన్నారుల సంక్షేమం, విద్యాభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమానికి తన పూర్తి సహకారం ఉంటుందని హరిబాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, దయాకర్, కరుణ, రాంబాబు, శేఖర్, మస్తాన్, బాలాజీ, అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎంటీవోను సందర్శించిన సీపీ



**రామగుండం :** పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని వాహన రవాణ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. శుక్రవారం ఆయన ఎంటీవోలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటీవో కార్యాలయ పరిసరాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎంటీవో కార్యాలయంలో అకస్మిక తనిఖీలు నిర్వహించిన సీపీ అంబర్ కిషోర్ ఝా.. ఆవరణ, పోలీసు వాహనాల పార్కింగ్ ప్రాంతం, సిబ్బంది విశ్రాంతి బ్యారక్‌లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు ప్రభుత్వ వాహనాల నిర్వహణ, సంరక్షణపై

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలి

- క్షేత్రస్థాయిలో సర్ నిర్వహణ పైఆర్డీవోలకు తాసిల్దారులకు గూగుల్ మీట్ నిర్వహణ
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్





మెదక్,జులై,10,
పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పక్కాగా నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.ఎస్ఐఆర్ లో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ క్షేత్రస్థాయిలో సర్ నిర్వహణ పై ఆర్డీవోలకు తాసిల్దారులకు గూగుల్ మీరు ద్వారా ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను జిల్లాలో పారదర్శకంగా చేపట్టాలని ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ వివరాల, నమోదు ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఎంత శాతం పూర్తయ్యింది, ఓటర్లు అందరికీ ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయిందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో లేని ఓటర్లకు కూడా సమాచారం అందించాలని, గడువు లోపు వారు తమ ఎన్యూమరేషన్ ఫారంలు తిరిగి అందించేలా చూడాలన్నారు. జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లిన వారి ఎన్యూమరేషన్ ఫారంలను జాగ్రత్తగా పరిశీలించాలని, వివరాలు సరి చూసుకున్న మీదట వారి కుటుంబ సభ్యుడి సంతకంతో తీసుకోవచ్చని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ ను ఏకకాలంలో సమాంతరంగా నిర్వహించాలని అన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలో పొందుపర్చిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా నిర్ధారణ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.. ఓటర్లతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ఓటరు మ్యాపింగ్ విషయంలో సహకారం అందించాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ దగ్గర ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన, డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తిస్తూ, ఓటరు జాబితాలో మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, సకాలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు బీఎల్ఓ లకు తగిన సహకారం అందించాలని అందిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో , మెదక్ ఆర్డిఓ రమాదేవి, ఎన్నికల సూపరిండెంట్ గఫార్, ఆర్డీవోలు, తాసిల్దారులు ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ముత్తంగి డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ: సేవాభావంతో ముందుకొచ్చిన శాపురం నర్సింహా రెడ్డి



పటాన్‌చెరు, జూలై 10:
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ముత్తంగి పరిధిలోని వెలిమెల, సందుగూడెం మరియు వెలిమెల తండా గ్రామాల్లో నిత్యం సేవలం దిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముత్తంగి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాపురం నర్సింహా రెడ్డి , కార్మికులకు స్వయంగా చీరలను అందజేశారు.సమాజానికి వెన్నెముక పారిశుద్ధ్య కార్మికులు: శాపురం నర్సింహా రెడ్డి ఈ సందర్భంగా శాపురం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. "ప్రజల



ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం ఎండనక, వాననక నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి వెన్నెముక వంటి వారు. వారి నిస్వార్థ సేవలను గుర్తించి, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని కొనియాడారు.ముత్తంగి డివిజన్ ప్రజ లకు నిరంతరం సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా కార్మికుల సం క్షేమం కోసం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించిన జాయింట్ సీపీ సన్ ప్రీత్ సింగ్

- ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వర్షాకాలంలో ఇబ్బందులు నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు జాయింట్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సూచన








సైబరాబాద్, నవతరం:
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ నివారణ, ట్రాఫిక్ ప్రవాహాన్ని మరింత సులభతరం చేయడం, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడం లక్ష్యంగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్., బుధవారం జేఎన్‌టీయూ జంక్షన్, కూకట్‌పల్లి వై జంక్షన్‌లతో పాటు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన వాటర్ లాగింగ్ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ ట్రాఫిక్--2 శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., అదనపు డీసీపీ ట్రాఫిక్--2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్యలతో కలిసి జేఎన్‌టీయూ, కూకట్‌పల్లి వై జంక్షన్‌లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, వాహ నాల రద్దీ, సిగ్నల్ నిర్వహణ, ట్రాఫిక్ ప్రవాహంపై సమీక్ష నిర్వహి ంచారు. అనంతరం డీసీపీ ట్రాఫిక్--1 ఎస్. రవికుమార్, అదనపు డీసీపీ ట్రాఫిక్--1 జి. హనుమంతరా వుతో కలిసి గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌సీయూ గేట్ నెం.2, ఐఐఎల్ యూ-టర్న్ వద్ద ఉన్న ప్రధాన వాటర్ లాగింగ్ ప్రాంతాలను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న సమస్యల పరిష్కార పనులను పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీకి కారణమవు తున్న అంశాలను గుర్తించి, వాహనాల రాకపోకలు మరింత సాఫీగా సాగేలా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జాయింట్ సీపీ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించడం, జంక్షన్‌ల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, వర్షాకాలంలో నీటి నిల్వల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాటర్ లాగింగ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖ లతో సమన్వయం చేసుకుని మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌల భ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# ఓటరు సర్వేనా? కేవలం దరఖాస్తుల పంపిణీనా?

- క్షేత్రస్థాయిలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' లోపాలపై పౌరుల పెదవి విరుపు
- ఇంట్లో ఉన్నవారి వివరాలు అడగకుండానే వెనుతిరుగుతున్న బీఎల్ఓలు
- పాత చిరునామాలకే వెళ్లమనడంపై సామాన్యుల ఆగ్రహం
- పత్రికకు 'బండి మధుసూదనరెడ్డి' వినతి


భారత ఎన్నికల సంఘం
గణన ఫారం
Name and contact No of BLO: SANJEEV KUMAR, 9885666530
ఓటరు పేరు: సూర్య వర్ధన రెడ్డి బండి
ఓటరు ఫోటోగుర్తింపు కార్డు: RDV6456024
క్రమ సంఖ్య: 1376

(కూకట్‌పల్లి, నవతరం)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ క్షేత్రస్థాయిలో సాగుతున్న తీరుపై నగర పౌరుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ, సిబ్బందిని కేటాయించి నిర్వహిస్తున్న ఈ ఇంటింటి సర్వే.. కేవలం ఫారాల పంపిణీకే పరిమితమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాలు సేకరించకుండానే వెనుతిరుగుతున్న సిబ్బంది ఇటీవల కూకట్‌పల్లి పరిధిలోని 'రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్' కమ్యూనిటీలో గత నాలుగు రోజులుగా బూత్ లెవెల్ అధికారులు (బి.ఎల్.ఓ) పర్యటిస్తున్నారు. అయితే, వారు ఆయా ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రస్తుత ఓటర్ల వివరాలను సేకరించడం లేదు. తమ వద్ద ఉన్న పాత ముద్రిత ఓటర్ల జాబితా దరఖాస్తును ఇచ్చి, "దీన్ని మీరే నింపి మాకు అందించండి" అని చెప్పి వెనుతిరుగుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వలస వచ్చిన వారి పరిస్థితి ఏంటి? ఉద్యోగరీత్యా, పిల్లల చదువులు, వృద్ధుల ఆరోగ్య అవసరాల కోసం నగరంలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి లేదా ఇతర జిల్లాల నుండి నగరానికి వలస వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకునే వారి సంఖ్య చాలా ఎక్కువ. ప్రస్తుతం సిబ్బంది ఇళ్లకు వచ్చినప్పుడు.. కొత్తగా వచ్చిన వారి వివరాలు అడిగి తెలుసుకుని, అక్కడికక్కడే దరఖాస్తు నింపించాల్సింది పోయి, "మీ పాత చిరునామా ఎక్కడైతే ఉందో అక్కడికే దరఖాస్తు వస్తుంది.. లేదంటే అక్కడ ఉండే బిఎల్ఓని సంప్రదించండి" అని బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తున్నట్లు తెలుస్తోంది.కార్యాలయాల చుట్టూ తిరగలేకే ఓటింగ్‌కు దూరం నగరంలో ఇప్పటికే ఓటింగ్ శాతం 50 నుండి 60 శాతానికి మించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం నివసిస్తున్న చోట ఓటు నమోదుకు అవకాశం ఇవ్వకుండా, పాత పోలింగ్ బూత్‌లు, కార్యాలయాల చుట్టూ తిరగమనడం సామాన్యులకు సాధ్యం కాని పని. కానీ పనిదినాల్లో ఉద్యోగాలకు సెలవులు పెట్టి వెళ్లలేరని, సెలవు రోజుల్లో అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు వాపోతున్నారు. గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో ప్రతి ఒక్కరి వివరాలను జనగణన తరహాలో చక్కగా సేకరించారని, ఇప్పుడు కూడా పాత ఓటర్ కార్డు వివరాల ఆధారంగా కొత్త దరఖాస్తులను సిబ్బందే సేకరిస్తే ప్రజలకు సులభతరంగా ఉంటుందని మేధావులు సూచిస్తున్నారు. భాషా సమస్య - అద్దె ఇళ్ల ఇబ్బందులు హైదరాబాద్ వంటి మహానగరంలో ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వారికి స్థానిక భాషపై పట్టు ఉండదు. కాబట్టి దరఖాస్తు ఫారాలలో తెలుగుతో పాటు ఆంగ్ల భాష కూడా ఉండాలని పౌరులు కోరుతున్నారు. అలాగే అద్దె ఇళ్లలో ఉండేవారు తరచూ ఇళ్లు మారుతుంటారు. వారు తమ కొత్త ఏరియా బి.ఎల్.ఓ ఎవరో, పోలింగ్ బూత్ ఏదో వెతుక్కోవడం అంత సులభం కాదు. అధికారులు క్షేత్రస్థాయిలోనే పత్రాలను పరిశీలించి పూర్తి వివరాలు సేకరించకపోతే, అర్హులైన భారత పౌరుల ఓట్లే గల్లంతయ్యే ప్రమాదం మెండుగా కనిపిస్తోంది అ ధికారులు స్పందించాలి"ఓటరు పరిశీలన, ప్రక్షాళన అనేది దేశ పౌరులకు అత్యంత ముఖ్యమైన ప్రక్రియ. ప్రతి భారత పౌరుడికి ఖచ్చితమైన ఒకే ఒక ఓటు హక్కు ఉండేలా చూడాలి. అధికా రులు ఇప్పటికైనా స్పందించి, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.)' విధివిధానాలను సవరించి, సరైన పద్ధతిలో ఇంటింటికీ తిరిగి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించేలా సిబ్బందిని ఆదేశి ంచాలి.'బండి మధుసూదనరెడ్డి, సామాజిక పౌరుడు, కూకట్‌పల్లి.

# ప్రభుత్వం వెంటనే జర్నలిస్ట్ హెల్త్ స్కీం అమలు చేయాలి

- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్
- సూరారంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు
- సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన



కుత్బుల్లాపూర్, నవతరం: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు సైతం ఆరోగ్య భద్రత కల్పించాలని, ఇందు కుగాను ఇప్పటికే ప్రారంభించి అమలు చేస్తున్న ఈ హెచ్ ఎస్ తో పాటు జి హెచ్ ఎస్ పథకాన్ని కూడా పునః ప్రారంభించాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ డిమాండ్ చేశారు. తెలంగాణ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలి స్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్--143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సూరారంలోని విఐపీ ఫంక్షన్ హాల్‌లో మల్లారెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, యూని యన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆస్కాని మారుతి సాగర్ శిబిరాన్ని ప్రారంభించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 లక్షల కుటుంబాలకు పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 వేలకు పైగా ఉండే జర్నలిస్టులను విస్మరించడం అన్యాయమన్నారు. వెంటనే జర్నలిస్ట్ హెల్త్ స్కీం పునరుద్ధరించాలని ఆయన కోరారు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కూడా అదే స్థాయిలో సంరక్షించుకోవాలని అన్నారు. వృత్తి ఒత్తిళ్లు, నిరంతర విధి నిర్వహణ మధ్య ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్ష లు చేయించుకోవాలని, ఆరోగ్య ంగా ఉన్నప్పుడే సమాజానికి మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆయన సూచించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వాలను తన చేతుల మీదుగా అందజేశారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యుల నుంచి ఆరోగ్య పరిరక్షణపై సూచనలు, సలహాలు పొందారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కూడా విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, సీనియర్ జర్నలిస్టులు సురేందర్, కళ్యాణ్, శివ, టీయూడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు సుగ్రీవుడు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, ఉపాధ్యక్షులు బాన్సాద వెం కటేష్, శ్రీనివాస్, సాయిలు, కార్యనిర్వాహక కార్యదర్శులు ఎ ర్రం పెంటయ్య, యాకూబ్, సందీప్, సూర్యచందర్, కార్యవర్గ సభ ్యులు సతీష్, పల్నాటి శివకుమార్, రాజు, బిక్షపతి, బాబు, శివ, అనంతరావుతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మెట్రో రైలు ప్రాజెక్టు-1లో వాటాపై కేంద్రం ఆసక్తి విలువ మళ్లీ మదింపు వెనక మతలబు ఇదే!



**హైదరాబాద్:** మెట్రో మొదటి ఫేజ్-1 ప్రాజెక్టులో వాటా తీసుకోవాలని కేంద్రం ఆసక్తి చూపిస్తోందా అందుకే ప్రాజెక్టు విలువను మరో సారి మదింపు చేయిస్తోందా అంటే అవుననే చెబుతున్నారు అధికారులు. కేంద్రప్రభుత్వంతో జరుగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలిస్తే ఇదే అనిపిస్తోందని చెబుతున్నారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులోని ఫేజ్-1, ఫేజ్-2లు వేర్వేరు యాజమాన్యాల కింద ఉంటే నిర్వహణ లో ఇబ్బందులు వస్తాయని అభ్యంతరం చెబుతోందని, ఒకే యాజమాన్యంలో ఉంటే మేలని సూచిస్తోందని సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం వివరాలిలా. అప్పుడు చూద్దామన్న రాష్ట్రం : మెట్రోరైలు ఫేజ్-1లోని ఎల్అండ్టీ వాటాను 100% కొనుగోలు చేశాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దానికి పూర్తిస్థాయి యాజమాని అవుతుంది. విస్తరణలో భాగంగా చేపట్టనున్న ఫేజ్-2ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ప్రాజెక్టుగా ప్రతిపాదించారు. నిర్మాణం పూర్తయిన తర్వాత నిర్వహణ సమయంలో సమన్వయ సమస్యలు ఎదురైతే ఎలా పరిష్కరిస్తారంటూ కేంద్ర ప్రభుత్వం గతంలో అడిగింది. ఫేజ్-2 పూర్తయిన మూడేళ్ల తర్వాత అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఒక అవగాహనకు రావొచ్చని రాష్ట్రం సమాధానమిచ్చింది.కేంద్రం మాత్రం రెండు దశల ప్రాజెక్టులూ ఒకే యాజమాన్యం కింద ఉండాలని భావిస్తున్నట్లు సమాచారం. దేశంలోని అన్ని మెట్రో రైళ్లు ఈ విధానంలో నడుస్తున్నాయని గుర్తుచేస్తోంది. అందుకే ఫేజ్?-1లో భాగస్వామి కావాలని ఆసక్తి చూపిస్తోందని సమాచారం. అదే జరిగినట్లయితే మెట్రోకి హైదరాబాద్లో ఉన్న 269 ఎకరాల భూములు, మాల్స్, ఇతరత్రాల న్నీ ఉమ్మడి ఆస్తులుగా మారతాయి.కేంద్రం వాటాదారుగా చేరినట్లయితే ఇదివరకు ఐఆర్ఎ ఫ్సీ ఇస్తానని చెప్పిన 3.5 నుంచి 4 శాతాని కంటే తక్కువ వడ్డీకే రుణాలు వచ్చే అవకాశం ఉంటుంది.మెట్రో ఫేజ్-1 నిర్వహణలో నష్టాలు రావడానికి ఏటా చెల్లిస్తున్న రూ.940 కోట్ల వడ్డీ ఒక కారణం. తక్కువ వడ్డీకి లోన్లు తెస్తే ఈ భారం తగ్గుతుంది. గతంలో ఎల్అండ్టీ మెట్రో రైలు(హైదరాబాద్) లిమిటెడ్కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.900 కోట్ల వడ్డీలేని లోన్సాఫ్ట్లోన్ ఇచ్చింది. మదింపులో ఈ మొత్తాన్ని మినహాయించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదించింది. ఇది కూడా మెట్రో ఫేజ్-1 విలువను తిరిగి మదింపు చేసేందుకు ఒక కారణమని సమాచారం.సంయుక్త ప్రాజెక్టు ల్లో వాటాలు ఇలా : మెట్రో రైలు చట్టంలో ఇటీవల చేసిన మార్పుల ప్రకారం ఉమ్మడి ప్రాజెక్టుల్లో కేంద్ర ప్రభుత్వం వాటా 20%, రాష్ట్రం వాటా 20%, లోన్ల ద్వారా 60% నిధులను సమకూర్చుకోవాల్సి ఉంటుం ది. కేంద్రం వాటా 20% అని చెబుతున్నప్పటికీ భూసేకరణ, నిర్మాణ సమయంలో వడ్డీల ఖర్చును తెలంగాణ రాష్ట్రమే భరించాల్సి ఉంటుంది. అప్పుడు కేంద్రం వాటా 18 శాతమే ఉంటుందని సమాచారం. ఫేజ్-1లో కేంద్రం వాటాను తీసుకున్నట్లయితే మెట్రో తొలి రెండు దశలూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ప్రాజెక్టులు అవుతాయి. అప్పుడు బోర్డులో కేంద్రం, రాష్ట్రం తరపున అధికారులు డైరెక్టర్లుగా ఉంటారు. సమన్వయంతో ప్రాజెక్ట్ పరుగులు పెడుతుందని కేంద్రం ప్రభుత్వం యోచిస్తోంది.సీఎం లేఖలు రాసినా స్పందన కరవు : మెట్రో రైలు ప్రాజెక్టుపై నిర్ణయాల అమలులో వేగం పెంచాలంటూ సీఎం రేవంత్రెడ్డి ఇటీవల కేంద్ర మంత్రులకు మరోమారు లేఖలు రాశారు. ఇప్పటివరకు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి స్పందన లేదు. విలువను తిరిగి లెక్కించేందుకు గురువారం వరకు ఎస్బీఐ క్యాప్స్ ఇంకా ఏర్పాటు కాలేదు. సమన్వయానికి కేంద్ర ప్రభుత్వం తరఫున అధికారిని సైతం నియమించలేదు.మూసీ ప్రాజెక్టుకు రూ.7,345 కోట్లు : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో మరో కీలక ముందడుగు పడింది. భూసేకరణ వ్యయం కాకుండా 6% నిర్వహణ ఖర్చులతో ఫేజ్?-1 మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు రూ.7,345.12 కోట్లు వెచ్చించేం దుకు అంగీకరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులను జారీ చేసింది. పరిపాలనా అనుమతి మంజూర వడంతో ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతులు తీసుకుని వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామని ఎంఆర్డీసీఎల్ (మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ) వివరించింది.

# హైదరాబాద్లో డ్రగ్స్ కలకలం.. ఐదుగురు ముఠా సభ్యుల అరెస్ట్




**హైదరాబాద్, జులై 10:** హైదరాబాద్ అత్తాపూర్లో ఎస్వోటీ, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి డ్రగ్స్ విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మహానగరంలో డ్రగ్స్ రవాణా, విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతు న్నారు. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ ఎస్వోటీ బృందం, అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన మెరుపు దాడుల్లో ఒక ప్రమాదకర డ్రగ్స్ ముఠా గుట్టురట్టయింది. అత్తాపూర్ పరిధిలో యథేచ్ఛగా మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ఐదుగురు నిందితుల ను పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు నిందితులు పోలీసుల నుంచి తప్పించు కుని పరారయ్యారు. పట్టుబడిన నిందితుల నుంచి భారీ మొత్తంలో ఎండీఎంఏ (వీణహీూ) డ్రగ్స్, నిషిద్ధ ఇంజెక్షన్లు, టాబ్లెట్లతో పాటు ఒక కత్తి, ఐదు మొబైల్ ఫోన్లు, రూ. 16,930 నగదును పోలీసులు సీజ్ చేశారు.పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ ముఠా డ్రగ్స్ సరఫరాకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు నగరంలోని దారుల్షిఫా ప్రాంతం నుంచి తక్కువ ధరకే ఈ డ్రగ్స్ను కొనుగోలు చేసి, వాటిని అత్తాపూర్కు తరలించి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తేలింది. ఈ దందాలో వినియోగదారులకు డ్రగ్స్ చేరవేయడానికి సయ్యద్ అబుల్ హసన్ (ఏూ2) అనే ఆటో డ్రైవర్ను కీలక వనరుగా వాడుకున్నారు. అరెస్టయిన వారిలో సయ్యద్ అబుల్ హసన్తో పాటు సైఫ్ అలీ మీర్జా, అహ్మద్ హుస్సేన్, షేక్ అయూబ్, మీర్ షబ్బీర్ అలీ ఉన్నారు. ఈ ముఠాలో కీలకమైన ప్రధాన నిందితుడు (ఏూ1) బాకర్, ముజాహిద్ అనే ఇద్దరు వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాగా, ఈ కేసులో కీలకంగా ఉన్న హసన్పై గతంలోనే పలు పోలీస్ స్టేషన్లలో చోరీలు, దోపిడీలు, ఎన్డీపీఎస్ (చీణూ) చట్టం కింద అనేక క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పాత నేరస్థులతో ముడిపడి ఉన్న ఈ డ్రగ్స్ నెట్వర్క్పై అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, దీని వెనుక ఇంకా ఎవరెవరి ం ఉందనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు.

# : హైదరాబాద్లో ఉద్రిక్తత.. మినిస్టర్స్ కాలనీ వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన



**హైదరాబాద్, జులై 10:** నగరం లోని మినిస్టర్స్ కాలనీ సమీపంలో శు క్రవారం ఉద్రిక్త పరిస్థి తులు నెలకొన్నాయి. విద్యారంగ సమస్యల ను వెంటనే పరిష్కరించాలని డిమా ండ్ చేస్తూ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్త లు మినిస్టర్స్ క్వార్టర్స్ను ముట్టడించేందుకు యత్నించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరిం చారు. ముందస్తు సమాచారం మేరకు భారీగా పోలీసులు అక్కడ మోహరించి వారిని అడ్డుకు న్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు.మినిస్టర్స్ క్వార్టర్స్ వైపు దూసుకెళ్లేందుకు యత్నించిన విద్యార్థి సంఘాల కార్యకర్తలను పోలీసులు అడ్డుకో వడంతో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచే సుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు పోలీసు బలగాలను రంగంలోకి దించి పలువురు విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్లకు తరలించగా, మినిస్టర్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం పర్యవే క్షిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే

# 3.38 కోట్లకు పూర్తైంది 60 లక్షలే మందకొడిగా ఎన్యూమరేషన్ పత్రాల డిజిటలైజేషన్



**హైదరాబాద్ :** 'సర్'లో నింపిన ఎన్యూమరేష న్పత్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. రాష్ట్రంలో 3.38 కోట్ల ఓటర్లు ఉన్నారు. వారిలో 99 శాతం మందికి ఎన్యూమ రేషన్ ఫారాలను అందించినట్లు ఎన్నికల సంఘం గణంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే వాటిని నింపి ఈ నెల 24లోపు కచ్చితంగా బీఎల్వోలకు సమర్పించా ల్సి ఉంది. వాటిని ఎప్పటికప్పుడు యాప్?లో నమోదు చేయాలి. అయితే ఇప్పటి వరకు 60 లక్షల పత్రాలను మాత్రమే ఆన్లైన్ చేశారు. మరో 2.78 కోట్ల పత్రాలను ఓటర్ల నుంచి సేకరించాల్సి ఉంది. ఇంకా పదిహేను రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఈ పత్రాలను ఎలా ఆన్లైన్లో నమోదు చేస్తారనే సందేహాలు కలుగుతున్నాయి. చివరి వారంలో ఒకేసారి ఓటర్లు పత్రాలను అందిస్తే వాటిని డిజిటలైజేష న్ చేయడం బీఎల్వోలకు ఇబ్బంది కలగవచ్చు. ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా ఓట్లు గల్లంతయ్యే ప్రమాదముంది. పూర్తిస్థాయిలో పంపిణీ కానీ పత్రాలు : ఎస్ఐఆ ర్ సర్వే జూన్ 25న ప్రారం భమై ఈ నెల 24తో పూర్తి కానుంది. ఇంకా 15 రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ రాష్ట్రం లో పూర్తిస్థాయిలో పత్రాల పంపిణీ మాత్రం కాలేదు. కొన్నిచోట్ల పత్రాలను స్థానిక నేతలు, కాలనీ సంఘాల ప్రతినిధులు తీసుకుని వారి వద్దనే పెట్టుకున్నారు. బీఎల్?వోలకు రోజువారీ విధులు ఉండటంతో చాలా సమయం వాటికే కేటాయిస్తున్నారు. దీంతో పత్రాలను పంపిణీ చేసిన వారి నుంచి తిరిగి తీసుకో వడంలో సమ స్యలు తలెత్తుతు న్నాయి. అయితే బీఎల్వోలు విధిగా మూడుసార్లు ఓటర్ల ఇళ్లకు వెళ్లాలనే నిబంధన ఉన్నప్పటికీ ఇది పూర్తి స్థాయిలో అమలవడం లేదు. అయితే ఈ ప్రాంతంలో 98 శాతం వరకు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ పూర్తయిందని పేర్కొన్నారు. అపార్ట్మెంట్లకు, గేటెడ్ కమ్యూనిటీకి చేరని బీఎల్వోలు : ఇప్పటికే సర్వే ప్రారంభమై 15 రోజులు గడిచినా తమ ఇళ్లకు, అపార్ట్మెంట్లకు గేటెడ్ కమ్యూనిటీ సముదాయాల వద్దకు బీఎల్వోలు రాలేదని, పత్రాలే ఇవ్వలేదని జీహెచ్?ఎంసీ పరిధిలో ఓటర్ల నుంచి ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సర్వే సమయాన్ని మరింత పొడిగించాలని ఎన్నికల అధికారులకు రాజకీయ పార్టీల నేతలు పలుసార్లు విన్నవిం చారు. ఇదే విషయమై కేంద్ర ఎన్నికల సంఘా నికి లేఖ రాయాలనీ సూచిస్తున్నారు. ప్రస్తుతానికి సర్వేకు సంబంధించి గడువు పొడిగింపు లేదని అధికార వర్గాలు చెబుతున్నా యి. ఇదే పరిస్థితి ఎదురైతే చివరి వారం రోజుల్లో పత్రాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎన్నో ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయి.బీఎల్ఏల సహకారంతో : మరోవైపు ఒక్క ఓటు తప్పిపోకుండా బీఎల్వోలకు సహాయకుడిగా ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్?ఏల సహకారం తీసుకుంటున్నారు. పల్లెల్లో వ్యవసాయం, కూలీ పనులకు వెళ్తున్న వారి కోసం ఉదయం 6 గంటలకే వెళ్లి ఫారాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో జీవనోపాధి కోసం గల్ఫ్?, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల వివరాలు కష్టంగా మారాయి. కుటుంబ సభ్యులు లేకపోవడంతో వారి కోసం ఆరా తీస్తున్నారు. అయితే ఆ కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో లేరు. భర్తది ఒకచోట, భార్య, పిల్లలది మరోచోట నమోదు కావడంతో ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వడంలో జాప్యం అవుతుంది.

# కాంగ్రెస్ నేతలకు కంటి పరీక్షలు చేయించాలి




**హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని బండి సంజయ్ మరోసారి ఆరోపిం చారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ ) గీతలు వారి మిత్రులకు అనుకూలంగా మారిపోతున్నాయంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు.కాగా, సకలం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఓవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేస న పోస్టు.. తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ప్రజా భవన్లో ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ను కలిసిన కొండా సురేఖ



**హైదరాబాద్ :** స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యవహార శైలిపై మంత్రి కొండా సురేఖ ప్రజా భవన్లో ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ను కలిసి ఫిర్యాదు చేశారు. అలాగే సాయంత్రం సచిన్ సావంత్ను కడియం శ్రీహరి సైతం కలువనున్నారు. కాగా, మంత్రి సురేఖకు తెలియకుండానే కడియం శ్రీహరి స్టేషన్ఘన్పూర్ పరిధిలోని ఆలయాల పరిస్థి తులపై హైదరాబాద్లో దేవాదాయ శాఖ కమిషనర్తో ఎండోమెంట్ రివ్యూ నిర్వహించిన విషయం తెలిసిందే.దేవదాయ శాఖ మంత్రినైన తనకే తెలియకుండా కడియం శ్రీహరి రివ్యూ చేయడంపై మంత్రి కొండా సురేఖ తీవ్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కడియంపై స్టేట్ కమాండ్కి కాకుండా నేరుగా ఏఐసీసీకి ఫిర్యాదు

# ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు



**వీణవంక, జూలై 10 :** ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వీణవంక మండలంలోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన సౌకర్యాలు లేవని, సిబ్బంది లేరని ఎమ్మెల్యేకు పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో కౌశిక్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి పీహెచ్సీని శు క్రవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపీ రిజిస్టర్, మెడికల్ షాపు, ల్యాబ్ తదితర విభా గాలను పరిశీలించి, డాక్టర్ సంతోష్ను వివరా లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పీహెచ్సీలో అరకొర సిబ్బందితో పూర్తి స్థాయిలో వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలోని చల్లూరు గ్రామస్తులు పీహెచ్సీలో ప్రజలకు సరైన వైద్యం అందడంలేదని ఫిర్యాదు చేశారని తెలిపారు.ఆసుపత్రికి మొత్తం 12 మంది సిబ్బంది మంజూరై ఉన్నప్పటికీ వారిలో ఆరుగురు డిప్యుటేషన్పై ఆయా ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్నారని, చల్లూరులో మాత్రం ఒక్క వైద్యాధికారి, అరకొర సిబ్బందితో ఆసు పత్రి నిర్వహణ జరుగుతుండటంతో ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చల్లూరు పీహెచ్సీ ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించి, ప్రసవాలలో విశేష ప్రతిభ కనబరిచి మూడు సార్లు అవార్డసాధించిందని గుర్తు చేశారు.

# చెరువులను మినీ ట్యాంక్బండ్లు చేస్తామన్నారు ఐదేళ్లుగా పనులు సా....గదీస్తున్నారు



**వరంగల్:** రాష్ట్రంలోని ప్రధాన నగర చెరువులను మినీ ట్యాంక్ బండ్లుగా అభివృద్ధి చేసి, అందాలను మరింత ద్విగుణీకృతం చేయడంతో పాటు ప్రజలకు ఆహ్లాదం పంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయా తటాకాలకు సంబంధించిన పనులకు ముందడుగు పడినా, సకాలంలో పూర్తి కావడం లేదు. ఏళ్ల తరబడి నత్తనడకన పనులు సాగుతుండటం, కేటాయించిన నిధులూ వెనక్కి వెళ్లడంతో త్రినగరి వరంగల్లో మినీ ట్యాంక్ బండ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. రూ.కోట్లు ఖర్చు చేసి చేపట్టిన పనులేవీ కొలిక్కి రాకపోవడంతో ప్రజలకు ఆహ్లాదం అందని ద్రాక్షగానే మారింది. ఇంకోవైపు రూ.కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన కొన్ని పరికరాలూ వినియోగంలోకి రాకపోవడంతో అటకెక్కుతు న్నాయిసుందరీకరణ చేయాల్సిన చెరువులు : వరంగల్, హనుమకొండ, ఖాజీ పేట వాసులకు ఆహ్లాదం పంచేందుకు నగరం లోని పలు చెరువులను మినీ ట్యాంక్ బండ్ లుగా, పర్యా టక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు దాదాపు ఐదేళ్ల క్రితమే పనులు ప్రారంభ మయ్యాయి. అయితే బల్దియా యంత్రాంగం పట్టింపులు లేకపోవడం వల్లో లేక నగరవాసుల దురదృ ష్టమో కానీ ఇప్పటికీ ఒక్క మినీ ట్యాంక్ బండ్ కూడా పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబా టులోకి రాలేదు. నగరంలోని భద్రకాళి చెరువు, వడ్డేపల్లి చెరువు, వడ్డేపల్లి చిన్న చెరువు, ఉర్సురంగ సముద్రం, పద్మాక్షి ఆలయ చెరువుల్లో నాలుగింటిని మినీ ట్యాంక్ బండ్జాబితాలో చేర్చారు.అన్ని పనులూ అరకొరగానే : చెరువుల అభివృద్ధి పనులకు కొన్నింటికి స్మార్ట్ సిటీ పథకం, అమృత్ పథకం, రాష్ట్ర ప్రభుత్వ నిధులు కలిపి కేటాయించి పనులకు అంకురార్పణ చేశారు. పద్మాక్షి ఆలయ తటాకానికి ప్రత్యేక నిధులు కేటాయించి బతుకమ్మ ఘాట్?గా సుందరీకరించే పనులకు శ్రీకారం చుట్టారు. దాదాపు అన్ని మినీ ట్యాంక్ బండ్ పనులు ఒకటి రెండు సంవత్సరాల వ్యవధిలో చేపట్టారు. మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు సమయం అవుతున్నా, ఒక్కటీ పూర్తి కాలేదు. దీంతో ప్రజలకు ఒక్క మినీ ట్యాంక్ బండ్ కూడా అందుబాటులోకి రాలేదు.రూ.కోట్ల పరికరాలు నిరుపయోగం : భద్రకాళి చెరువుపై మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం ప్రభుత్వం మొత్తం రూ.62 కోట్లు కేటాయించి ంది. 2018లోనే ఈ పనులు ప్రారంభించగా, రెండేళ్ల వరకు కొంతమేర పూర్తయ్యాయి. చెరువు కట్ట బలోపేతంతో పాటు సుందరీకరణ పనులు చేపట్టారు. పిల్లలకు పార్కు, ఆట వస్తువులు, ఓపెన్? జిమ్ వంటి పరికరాలు ఏర్పాటు చేశారు. కానీ ప్రధానమైన బండ్ నిర్మా ణం, సుందరీకరణ పూర్తి కాకపోవడంతో ప్రజ లు అటువైపు రావడం లేదు. ఫలితంగా రూ. లక్షలు వెచ్చించి అమర్చిన పరికరాలు ఎందుకూ పనికి రాకుండా శిథిలావస్థకు చేరుతున్నాయి.

Printed **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, On behalf of **SIRIGIRI VARADARAJU**,and printed at Kranthi publications, D.NO.2-504/1 **Aditya Nagar** colony Arasavilli Srikakulam dist, **ANDHRA PRADESH STATE** 532 401 **Published at** Kranthi publications D.NO.2-504/1 Srikakulam dist, ANDHRAPRADESH STATE 532 401. Editer : **SIRIGIRI VARADARAJU** Email: navatharamraju @gmail.com **CELL : 9959007255, 8340844777**